ఎచ్చెర్ల: రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో బురిడి కంచరాం, ఎచ్చెర్ల, ఎస్.ఎం.పురం, ఎస్.ఎస్.ఆర్ పురం, కేశవరావు పేట గ్రామాల్లో 6వరోజు ప్రత్యేక సేవా శిబిరాలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో పోలియో చుక్కలను దగ్గర ఉండి వేయించారు. అనంతరం వాలంటీర్లు రోడ్డు భద్రతపై అవగాహన కలిగించారు. మధ్యాహ్నం ఆనంద ఆదివారం కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లోని పిల్లలతో మమేకమై ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. కార్యక్రమంలో డైరెక్టర్ ప్రొఫెసర్ బాలాజీ, ఎఒ డా.ముని రాధాకృష్ణ, డీన్.డా.శివరామకృష్ణ, క్యాంపస్ 2 ఇన్‌ఛార్జి సాగర్, కో-ఆర్డినేటర్ డా.పెద్దింటి ముకుందరావు, ప్రోగ్రాం ఆఫీసర్లు డా.వి.సింహాచలం, డా.బి.శ్రీధర్, పి.గాయత్రి, అసిరినాయుడు, ఆర్.పద్మావతి, వాలంటీర్లు పాల్గొన్నారు.

రణస్థలం : విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు వి.ఎస్. పురం గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని ఐదేళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు స్వయంగా వేసి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.

కవిటి: నిండు ప్రాణానికి రెండు చుక్కలతో రక్షణ లభిస్తుందని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు. మండలంలోని రాజపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆదివారం చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యుడు డాక్టర్ శశిధర్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : రోటరీ క్లబ్, మున్సిపల్, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యాన బెల్లుపడా అర్బన్ హెల్త్ సెంటర్‌లో చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి చిన్నారులకు చుక్కల మందు వేశారు. రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ వెంకటేష్‌రెడ్డి, కాదా రామకోటి, కమిషనర్ రమేష్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దేవేంద్రరెడ్డి పర్యవేక్షించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు దక్కత కృష్ణమూర్తిరెడ్డి, పైడిశెట్టి దినేష్‌కుమార్, డాక్టర్ త్రినాథ్‌రెడ్డి, వి.సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

పోలాకి : మండలంలోని మబగాం ప్రాథమిక పాఠశాలలో చినానరులకు పోలియో చుక్కలను ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదేళ్లలోపు బాలబాలికలకు పోలియో చుక్కల తప్పనిసరిగా వేయాంచాలన్నారు. భారతదేశాన్ని పోలియోరహితంగా మార్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా ఎన్నో ప్రయత్నాలు చేస్తూ వస్తున్నాయన్నారు. కార్యక్రమంలో కాయ రవి, డాక్టర్లు, ఎఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మెళియాపుట్టి : చిన్నారులకు పల్స్‌పోలియో రెండు చుక్కలు జీవితానికే రక్ష అని పిఎసిఎస్ అధ్యక్షులు సలాన మోహనరావు, వెంకటరావు, రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని వసుంధర, మెళియాపుట్టి పంచాయతీల్లోని పోలియో కేంద్రాల వద్ద చిన్నారులకు వేసిన చుక్కల మందు కార్యక్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో బూర్ల లలితకుమారి, బసవ పరమేశ్వర్‌రెడ్డి, రవ్వల గణపతిరావు, బొచ్చు ప్రసాదరావు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: మండలంలోని తిలారులో మాజీ ఎంపిపి తర్ర రామకృష్ణ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అలాగే కొత్తపల్లి, నిమ్మాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని సెంటర్లలో పోలియో చుక్కలు వేసినట్లు సిబ్బంది తెలిపారు.

ఆమదాలవలస : చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

పోలాకి : పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తి

పలాస : మండలంలోని రెంటికోట పిహెచ్‌సి ఆధ్వర్యాన నిర్వహించిన పల్స్ పోలియో విజయవంతమైంది. 1698 పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేశారు. దీంతో 98 శాతం పల్స్ పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారి సునీల్ కుమార్, మౌళిక తెలిపారు. మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, మున్సిపల్ కమిషనర్ ఇ.శ్రీనివాసులు, మండలంలోని బొడ్డపాడులో కిక్కర ఢిల్లీరావు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో సిహెచ్‌ఒ ఆదమ్మ, పిహెచ్‌ఎన్ లలిత కుమారి, ఫార్మసీ ఆఫీసర్ బోనెల గోపాల్, సూపర్‌వైజర్ పద్మావతి, కామేశ్వరరావు పాల్గొన్నారు.

కొత్తూరు : మండలంలోని కురిగాం పిహెచ్‌సి పరిధిలో ప్రధాన వైద్యాధికారి పెద్దన ప్రసన్నకుమార్ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. 2542 మంది చిన్నారులకు గాను 2538 మందికి చుక్కలు వేశామన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ బుజ్జిబాబు పాల్గొన్నారు.

షాపును ప్రారంభిస్తున్న రామరాజు

బంగారు కుటుంబాలు దత్తత

ప్రజాశక్తి- కొత్తూరు

ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి4కు పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్, పార్టనర్ షిప్ స్పందించి మండలంలోని పొన్నుటూరుకు చెందిన రెండు బంగారు కుటుంబాలను ఆదివారం పాతపట్నానికి చెందిన రామరాజు ఛారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజు దత్తత తీసుకున్నారు. పొన్నుటూరుకు చెందిన కీర్తిశేషులు పతివాడ లక్ష్మీనారాయణ కాంతమ్మల జ్ఞాపకార్థం, నిరుపేద అనారోగ్యమైన వలుదొర మాధవరావు కుటుంబాన్ని దత్తత తీసుకన్నారు. రూ.20 వేలుతో కిరాణా షాపు ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు ఎద్దు సంతోష్‌కుమార్, ఉప సర్పంచ్ డొళ్ల చిన్నారావు, విశ్రాంత విఆర్‌ఒ బలగ అప్పారావు నాయుడు, వంబరవెల్లి చంద్రశేఖరరావు, డొళ్ల షణ్ముఖరావు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేస్తున్న సంఘం ప్రతినిధులు

'వి ఫర్ నీడి' సేవలు

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

అమెరికాలో నివసిస్తున్న తెలుగువారితో ఏర్పడిన 'వి ఫర్ నీడి' సంస్థ పేదల సహాయానికి ముందుకొచ్చింది. అనకాపల్లిలో ప్రమాదానికి గురైన నౌపడకు చెందిన జీరు చిన్నారావు కుటుంబానికి రూ.10 వేలు, పెరాలసిస్ స్ట్రోక్‌కు గురైన కోటబొమ్మాళి గ్రామానికి చెందిన దేవాది మహేశ్వరరావు కుటుంబానికి రూ.8 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ సేవలను అభినందిస్తూ మనబడి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రెడ్డి సూరిబాబు కృతజ్ఞతలు తెలిపారు.

నిర్విరామంగా ఘంటసాల ఆరాధన

గీతాలను ఆలపిస్తున్న గాయకుడు నారాయణ

అరసవల్లి: హైదరాబాదుకు చెందిన కిన్నెరా ఆర్ట్స్ థియేటర్స్ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యాన అంబేద్కర్ ఆడిటోరియంలో 12 గంటల నిర్విరామ ఘంటసాల ఆరాధనోత్సవాలు ఆదివారం ఉదయం 9 గంటలకు ప్రారంభయ్యాయి. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గొండు శంకర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విజయనగరం సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్, ప్రముఖ గాయకులు బి.ఎ.నారాయణ ఆధ్వర్యాన ఘంటసాల పాడిన పాటలతో సినీగీత ఆలాపన నిర్వహించారు. ఈ సందర్భంగా 'వాతాపి గణపతిం భజే పాటతో ప్రారంభమై శేషశైల వాస, దినకరా శుభకర, మాణిక్య వీణ, నా మది పాడిన, ముక్కోటి దేవతలు, రాధికృష్ణ రాధిక' తదితర పాటలు నారాయణ ఆలపించి ప్రేక్షకులను మంత్రముగ్ధులు చేశారు. శ్రీకాకుళానికి సంబంధించిన గాయకులు నిక్కు అప్పన్న, కళ్యాణ రామ్మోహనరావు, కె.ఎల్.ఎన్.మూర్తి, మంగవేణి, మాలతి తదితరులు నెలవంక తొంగి చూసింది, చేతిలో చెయ్యేసి చెప్పు బావా, నను మరువని దొరవని తెలుసు, నన్ను దోచుకుందువటే, తెలిసిందిలే తెలిసిందిలే నెలరాజా, ఊహలు గుసగుసలాడే పాటలు పాడారు. అదేవిధంగా మార్గదర్శి శ్రీను, త్రివిక్రమదేవ్, శారద, శ్రీలక్ష్మి ఆధ్వర్యాన కడవెత్తుకొచ్చింది కన్నెపిల్ల, పిలిచిన పలుకవు ఓ జవరాలా, కుషి కుషిగా నవ్వుతూ సినీ గీతాలను ఆలపించారు. అనంతరం హైదరాబాద్‌కు చెందిన అమలాపురం కన్నారావు, శరత్, గంటి రామకృష్ణ, శైలజ ఆధ్వర్యాన సినీ గీతాలు ఆలపించారు. హైదరాబాద్ నుంచి వచ్చిన ప్రముఖ యువ గాయకుడు కారుణ్య రావే నా చెలియా, నందిని చరితము వినుమ, దేవదేవ దవళాచల మందిద, చేసేది ఏమిటో, ప్రేమించి పెళ్లి చేసుకో సినీ గీతాలను ఆలపించి ప్రేక్షకుల్లో ఉత్సాహం కల్పించారు. అదేవిధంగా నెల్లూరు, విజయవాడ, కాకినాడ, విజయనగరం, రాజమండ్రి, విశాఖపట్నం నుంచి వచ్చిన గాయకులు ఘంటసాల పాడిన పాటలను ఆలపించారు. సుమారు 118 ఘంటసాల ఆలపించిన పాటలతో 60మంది గాయని గాయకులతో 12 గంటల పాటు నిర్విరామ పాటల కార్యక్రమం సాగింది. అనంతరం గాయనీ గాయకులకు ధ్రువపత్రాలు, మెమొంటోలు, దుశ్శాలువలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్ కార్యదర్శి ముద్దాలి రఘురాం, కె.సుబ్బారావు, ఆర్.ప్రకాశరావు, ఘంటసాల ఆరాధన ఉత్సవ కమిటీ ప్రతినిధులు, రెడ్‌క్రాస్ చైర్మన్ జి.జగన్మోహనరావు, నిక్కు అప్పన్న, మండ కామేశ్వరరావు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న జనార్ధనరావు

వినియోగదారుల చట్టంపై అవగాహన

ప్రజాశక్తి- పలాస

విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి వినియోగదారుల రక్షణ చట్టంపై అవగాహన పెంచుకోవాలని వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర వైస్ చైర్మన్ లఖినాన వెంకటాచలం అన్నారు. మండలంలోని బ్రాహ్మణతర్ల ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం మండల సంఘం అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దువ్వాడ జనార్ధనరావు అధ్యక్షతన అవగాహనా సదస్సు నిర్వహించారు. ముందుగా జంట పట్టణాల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 18 నుంచి 24 వరకు వినియోగదారులు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వినియోగదారుల చైతన్యపరిచే కార్యక్రమాలు చేపడుతున్నట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా చట్టంలోని అంశాలను తెలుసుకొని నష్టపోయేటప్పుడు వినియోగదారుల కమిషన్‌ని ఆశ్రయించాలన్నారు. డిజిటల్ న్యాయపాలన ద్వారా సమర్థ, సత్వర పరిష్కారం అనే అంశంపై విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. కల్తీ, నకిలీ వస్తువులు గుర్తింపు తెలుసుకోవాలన్నారు. వినియోదారులగా వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు బిల్లు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం తారకేశ్వర్ పండా, ఎం.అరుణ్‌కుమార్, డి.జి.ఆర్.శర్మ, కె.కె.సీతారామ్మూర్తి పాల్గొన్నారు.

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

మండలంలోని కురుడు పంచాయతీ జాతీయ రహదారిలోని పాకివలస ఫ్లైఓవర్ బ్రిడ్జికి ఇరువైపులా సర్వేస్ రోడ్‌లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని గ్రామానికి చెందిన టిడిపి నాయకులు చింతల సింహాచలం కోరారు. ఈ సందర్భంగా ఆదివారం విలేకరులతో మాట్లాడారు. సారవకోట, పాతపట్నం మండలాల నుంచి జాతీయ రహదారికి వచ్చే వాహనాలు బ్రిడ్జి కింద నుంచి బయటకు వచ్చే సమయంలో, టెక్కలి వైపు నుంచి వచ్చే వాహనాలు ఎవరి పందాలో వారు వస్తుండడం వల్ల సమీపానాకి వచ్చేసరికి అప్రమత్తంగా లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. అనేక ప్రమాదాలు తృటిలో తప్పుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. స్పీడ్ బ్రేకర్లు వేయడం ద్వారా టెక్కలి వైపు నుంచి వచ్చే వాహనాల వేగాన్ని తగ్గించి ప్రమాదాలు నివారించవచ్చని అభిప్రాయపడ్డారు. సంబంధిత ఎన్‌హెచ్‌ఐ అధికారులు దృష్టి సారించి ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు వేగ నిరోధకాలు ఏర్పాటు చేయాలని కోరారు.

మోసానికి పాల్పడిన వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి- పలాస

మోసానికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసి ఆయన వద్ద నుంచి రూ.45 వేలు నగదు స్వాధీనం చేసుకున్నామని కాశీబుగ్గ సిఐ రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒడిశా రాష్ట్రం గంజాం జిల్లా జగన్నాథపురానికి చెందిన లోట్ల లచ్చుమయ్య కారు డ్రైవరుగా పనిచేస్తున్నాడు. పలాసకు చెందిన సునీల్, ఒడిశా రాష్ట్రానికి చెందిన మరొక వ్యక్తితో పరిచయమైందన్నారు. ఈ సమయంలో సునీల్, మరొక వ్యక్తి రూ.పది లక్షలు ఇస్తే... రూ.50 లక్షలు దొంగనోట్లు ఇస్తామని లచ్చుమయ్యను నమ్మబలికారని అన్నారు. అందులో భాగంగా ఈ నెల 8న మొగిలిపాడు బ్రిడ్జి వద్దకు లచ్చుమయ్య రూ.పది లక్షలు నగదు తీసుకొచ్చారని తెలిపారు. అనుకున్నట్టుగానే సునీల్, మరొక వ్యక్తి ఓ బ్యాగ్‌ను తీసుకొచ్చి లచ్చుమయ్యకు ఇచ్చి రూ.పది లక్షలు తీసుకున్నారని తెలిపారు. అప్పుడు బ్యాగ్ ఓపెన్ చేయకు.. ఇంటికి వెళ్లి చూడు అని లచ్చుమయ్యకు చెప్పి సునీల్, మరొక వ్యక్తి అక్కడి నుంచి వెళ్లిపోయారని అన్నారు. లచ్చుమయ్య ఇంటికి వెళ్లి బ్యాగ్ చూడగా అందులో బుక్స్ ఉండడంతో షాక్‌కు గురయ్యాడు. మోసపోయానని గ్రహించి వెంటనే కాశీబుగ్గ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని అన్నారు. కేసు దర్యాప్తు అనంతరం సునీల్‌ని ఆదివారం అమరావతి డాబా దగ్గరలో అరెస్టు చేశామన్నారు. ఆయన వద్ద నుంచి రూ.45 వేలు రికవరీ చేశామన్నారు. ఇందులో రెండో నిందితుడి కోసం గాలిస్తున్నామని తెలిపారు.

కుమారుడిని తల్లిదండ్రులకు అప్పగిస్తున్న పోలీసులు

తల్లిదండ్రులకు కుమారుడు అప్పగింత

ప్రజాశక్తి- రణస్థలం

లావేరు మండలం రావివలస గ్రామ సమీపంలో 16వ నంబర్ జాతీయ రహదారి పక్కన ఒక వ్యక్తి బైక్‌పై ఉన్నట్లు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధి శ్రీకాంత్ జె.ఆర్.పురం పోలీసులకు సమాచారం అందించారని ఎస్‌ఐ ఎస్.చిరంజీవి ఆదివారం తెలిపారు. తక్షణమే సిబ్బంది అక్కడికి వెళ్లి ఆయనను విచారించగా, ఒడిషా రాష్ట్రం, కంధమాల్ జిల్లా, బిషిపడ గ్రామానికి చెందిన వ్యక్తిగా తేలింది. ఆయన మొబైల్‌లో ఉన్న నంబర్ తీసి బంధువులకు ఫోన్ చేసి ఆయన జె.ఆర్. పురంలో ఉన్నట్లు తెలియజేయడంతో ఆయన మానసిక స్థితి సరిగా లేదని, వారు కూడా వెతుకుతున్నట్లు తెలిపారు. ఆయన తల్లిదండ్రులు స్టేషన్‌కు వచ్చి, ఆధార్ కార్డ్, ఇతర వివరాలు ధ్రువీకరించిన తర్వాత, ఆయనను వారికి అప్పగించడం జరిగిందని ఎస్‌ఐ పేర్కొన్నారు.

బైక్ ఢీకొని వృద్ధుడు మృతి

పర్లాకిమిడి : గజపతి జిల్లా పర్లాకిమిడి సమీపం జాజ్‌పూర్ వద్ద గుర్తు తెలియని ద్విచక్ర వాహనం ఢీకొని గుసాని సమితి కత్తలకవిటి పంచాయతీ మహాదేవపురానికి చెందిన వృద్ధుడు మృతి చెందాడు. మృతుడి వివరాలు తెలియరావాల్సి ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం పర్లాకిమిడి ఆస్పత్రికి తరలించారు. ఐఐసి ప్రశాంత్ భూపతి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌కు శుభాకాంక్షలు



శ్రీనువాసరావుతో విశ్వక్సేన్

లావేరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన జనసేన రాష్ట్ర కార్య నిర్వాహన కమిటి చైర్మన్ కళ్యాణం శివ శ్రీనువాస రావును ఎచ్చెర్ల జనసేన ఇన్‌ఛార్జి విశ్వక్సేన్ ఆదివారం మంగళగిరిలో కలిసి శాలువా, పుష్ప గుచ్ఛాన్ని ఇచ్చి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈయనతో పాటు ఎపి ఫారెస్ట్ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చైతన్య, కొండ ఉదయ్ శంకర్, గురు ప్రసాద్ గౌడ తదితరులున్నారు.

నేడు క్రిస్మస్ వేడుకలు

శ్రీకాకుళం: నగరంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆడిటోరియంలో ఈనెల 22న క్రిస్మస్ హైటీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంట లకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి అంద రూ ఆహ్వానితులేనని, పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు.

ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

శ్రీకాకుళం సిటీ : శిబిరాన్ని పరిశీలిస్తున్న కృష్ణదాస్

బూర్జ : రక్తదానం చేస్తున్న రవికుమార్ తదితరులు

రణస్థలం : కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కిరణ్ కుమార్

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు పార్టీ కార్యాలయంలో అదివారం నిర్వహించారు. రక్తదాన శిబిరంతో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వైసిపి జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, నాయకులు చింతాడ రవికుమార్, ఎంవి పద్మావతి, మామిడి శ్రీకాంత్ పాల్గొన్నారు.

రణస్థలం : వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజును ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ నేతృత్వంలో రణస్థలం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. పేదలకు దుప్పట్లు, రోగులకు పళ్లు, విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపిపి, జెడ్‌పిటిసి, వైసిపి మండల అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

కొల్లివలసలో రక్తదాన శిబిరం

బూర్జ: మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలు సందర్భంగా వైసిపి మండల అధ్యక్షుడు ఖండాపు గోవిందరావు ఆధ్వర్యంలో మండలంలోని కొల్లివలసలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వైసిపి కార్యకర్తలు, అభిమానులు 53 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఎంపిపి కె.దీప, జెడ్‌పిటిసి బెజ్జిపురపు రామారావు, సరుబుజ్జిలి వైసిపి మండల అధ్యక్షులు బెవర మల్లేశ్వరరావు, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి అజంతకుమారి, గేదెల మనోజ్ కుమార్, వైసిపి విద్యార్థి విభాగ నియోజక వర్గ కన్వీనర్ కిరణ్ కుమార్, సర్పంచ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పట్టణ పరిధిలో హయత్ నగర్‌లో నివాసం ఉంటున్న. బర్ల సూరమ్మ జ్ఞాపకార్థం వారి కుమార్తె చిన్ని వరహాలమ్మ, వైసిపి యువనేత ధర్మాన రామ్ మనోహర్ నాయుడు చేతుల మీదుగా శ్రీకూర్మం అన్నదాన సత్రానికి రూ.50 వేలు చెక్కును ఆలయ ఇఒకు ఆదివారం అందించారు. ఆయనతో పాటు బాగు చిరంజీవి, జయదేవు, బాగు ఈశ్వరరావు, సంతోష్ మంజు, సీతమ్మ, జయమ్మ, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పొందూరు: మండల కేంద్రంలో వైసిపి మండల అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి ఆధ్వర్యంలో మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అంబేద్కర్ కూడలిలోని వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి కేకు కట్ చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు చింతాడ సత్య ప్రసాద్, కె.గిరిబాబు, కిల్లాన సూర్యారావు, గుడ్ల మోహన్రావు, పి.రవిబాబు, గార రమణ, బి.ప్రతాప్, రమణమ్మ, వండాన సూరపు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

లావేరు: మండలంలోని వెంకటాపురంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు సర్పంచ్ బొంతు ఎల్లంనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి వేడుకలు జరపుకున్నారు. అనంతరం కూడలిలో స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కంది నాని, వి.రామారావు, పి.దాలినాయుడు, అప్పలస్వామి, పి.సత్యం, సూర్యారావు, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

నరసన్నపేట : నరసన్నపేటలో నిర్వహించిన మాజీ సిఎం జగన్ జన్మదిన వేడుకల్లో వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా జగన్ జన్మదిన వేడుకలు వైభవంగా నిర్వహించారన్నారు. పండగ వాతావరణంలో నిర్వహించిన ఈ వేడుకల్లో వైసిపి నాయకులు పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు జిల్లాను చైతన్యపరిచాయని అన్నారు. అలాగే పేదలకు దుప్పట్ల పంపిణీ, రక్తదానం నిర్వహించారు.

పలాస : కాశీబుగ్గ జిఎంఇ కాలనీలో ఆదివారం మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు ఆధ్వర్యాన మాజీ సిఎం జగన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి స్వయంగా రక్తదానం చేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి ఉంగ ప్రవీణ ఉంగ సాయికృష్ణ, పైల వెంకటరావు చిట్టి, బత్తిన హేమేశ్వరరావు, శిష్టి గోపి, బోర కృష్ణారావు, వైస్ చైర్మన్ మీసాల సురేష్‌బాబు పాల్గొన్నారు. అలాగే మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు ఆధ్వర్యాన నిర్వహించిన జగన్ జన్మదిన వేడుకల్లో మరడ భాస్కరరావు, గొర్లెల వేణుగోపాల్, డబ్బీరు నాగు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : మండలంలోని బెల్లుపడాలో జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు ఆధ్వర్యాన జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి సీడాప్ మాజీ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్ రెడ్డి, బిసి సెల్ కార్యదర్శి నర్తు నరేంద్రయాదవ్, వైస్ చైర్‌పర్సన్లు ఉలాల భారతీదివ్య, లాభాల స్వర్ణమణి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ రాంపత్ని చిట్టిబాబు, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు నర్తు ప్రేమ్‌కుమార్, ఎంపిపిలు బోర పుష్ప, పైల దేవదాస్‌రెడ్డి, ఎంపిపి ప్రతినిధి కడియాల ప్రకాష్, జెడ్‌పిటిసి ఉప్పాడ నారాయణమ్మ, పార్టీ అధ్యక్షులు ప్రకాశరావు పట్నాయక్, పాతిర్ల రాజశేఖర్, మున్సిపల్ వింగ్ అధ్యక్షులు కాళ్ల సత్యం పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు : మాజీ సిఎం జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రతినిధి పాలిన శ్రీనివాసరావు, ఎంపిపి ప్రతినిధి ఉదయకుమార్, దువ్వాడ మధుకేశ్వరరరావు, టి.రాజారావు, గురయ్యానాయుడు, దున్న బాలరాజు, అట్టాడ గోపి, కొర్రయి గోపి, కరుణాకర్, మామిడి భాస్కరరావు, ధర్మారావు, గూడ ఈశ్వరరావు, విద్యాసాగర్, గున్నమ్మ పాల్గొన్నారు.

మెళియాపుట్టి : మండలంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో నిర్వహించిన జగన్ జన్మదిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి, ఎంపిపి ప్రతినిధి బి.ఉదయ్‌కుమార్, వైసిపి మండల మాజీ కన్వీనర్ పల్లి యోగి, వైస్ ఎంపిపి ఎస్.ఆదినాయుడు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు ఉర్లాన బాలరాజు, కరణం శశిభూషణరావు, ఎస్.సుభాష్, టి.ప్రసాద రావు, కిరణ్ పాల్గొన్నారు.

కొత్తూరు: కొత్తూరులో జగన్ జన్మదినం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ గండివలస ఆనందరావు, ఎంపిపి సవర సావిత్రి, జెడ్‌పిటిసి కామక భాగ్యవతి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, సర్పంచ్ ప్రతినిధి అగతముడి రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.

పలాస : రక్తదానం చేస్తున్న మాజీ మంత్రి అప్పలరాజు

ఇచ్ఛాపురం : రక్తదాన శిబిరం ప్రారంభిస్తున్న విజయ, రామారావు

పొందూరు : కేక్ కట్ చేస్తున్న వైసిపి నాయకులు

ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్న కేంద్రం

సీతారాం సంతాప సభలో వామపక్ష, ప్రజాసంఘాల నాయకులు

మాట్లాడుతున్న మోహనరావు

ప్రజాశక్తి- మందస

కార్పొరేట్ ఫాసిస్ట్ ప్రభుత్వాన్ని ఉమ్మడిగా ఎదుర్కోవాలి వామపక్ష, ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. మండలంలోని గొల్లలపాలెంలో సీతారాం సంతాప సభ ఆదివారం నిర్వహించారు. సీతారాం జ్ఞాపకార్థం నిర్మించిన స్తూపానికి ఆయన సతీమణి హిమావతి పూలమాలతో ఆవిష్కరించారు. అనంతరం దాసరి తాతారావు అధ్యక్షత నిర్వహించిన సభలో మాట్లాడారు. లౌకిక ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ... రాజ్యాంగ వ్యవస్థలను మోడీ ప్రభుత్వం ధ్వంసం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాది మంది పేద ప్రజలకు ఆర్థిక ప్రోత్సాహంగా నిలిచిన ఉపాధి హామీ చట్టాన్ని మోడీ ప్రభుత్వం పేరు మార్చడమే కాకుండా... నిధులు కోత కూడా విధించి ప్రజలకు తీరని ద్రోహం చేస్తున్నారని అన్నారు. సీతారాం అన్ని కమ్యూనిస్టు పార్టీలతో ఆచరణాత్మక సంబంధాలు కలిగి ఉండడం అందరినీ ఒక వేదిక మీదకు తీసుకువచ్చే సందర్భానికి పునాది వేసింది. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోనారి మోహనరావు, సిపిఐ ఎంఎల్ జనశక్తి జిల్లా నాయకులు కోనేరు రమేష్, బమ్మిడి ఆనందరావు, లిబరేషన్ పార్టీ నాయకులు సన్యాసిరావు, మద్దిల రామారావు, కొనారి ఈశ్వరి, గోరకల బాలకృష్ణ, పోతనపల్లి కుసుమ, మామిడి భీమన్న, జనశక్తి నాయకులు, రాజేష్, మహిళా సంఘం నాయకులు నాగమణి, వంశధార సాధన కమిటీ నాయకులు మన్మథరావు, మానవ హక్కుల జిల్లా నాయకులు సవర నారాయణరావు పాల్గొన్నారు. ప్రజా కళామండలి నాయకులు నీలకంఠం బృందంతో ఆలాపన చేసిన చైతన్య గీతాలు ప్రజలను ఎంతో ఆకట్టుకున్నాయి.

ధ్యానం చేస్తున్న విద్యార్థులు

ట్రిపుల్ ఐటిలో ప్రపంచ ధ్యాన దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - ఎచ్చెర్ల

రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ట్రిపుల్ ఐటి)లో యోగా విభాగం ఆధ్వర్యాన ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులందరితో సామూహిక ధ్యాన ప్రక్రియ చేయించి, నిత్య జీవితంలో ధ్యానం ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థుల్లో మానసిక ప్రశాంతతను, ఏకాగ్రతను పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ వేడుకల్లో క్యాంపస్ సంచాలకులు కె.వెంకట ధనబాలాజీ, అధికారులు ముని రామకృష్ణ, శివరామకృష్ణ, వాసు, రవి గేదెల, యోగా శిక్షకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరా నిలుపుదల

ప్రజాశక్తి- కవిటి

మండలంలోని రాజపురం సబ్ స్టేషన్ పరిధిలోని 11కెవి భైరిపురం ఫీడర్‌లో ఆర్‌డిఎస్ఎస్ పనులు నిమిత్తం మంగళవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఇఇ జి.యజ్ఞేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. నెలవంక, సీమూరు, వడ్డీపుట్టుగ, బైరెడ్లపుట్టుగ, మజ్జిపుట్టుగ, కొమ్ముపుట్టుగ గ్రామాలకు, వ్యవసాయ సర్వీసులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

కోటబొమ్మాళి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

ఎంపికైన బాలికలు

మండలంలోని సింగుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఆదివారం నిర్వహించిన మహిళల కబడ్డీ ఎంపికల్లో కోటబొమ్మాళి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి బి.ద్రాక్షాయణి, బి.వెంకటలక్ష్మి ఎంపికయ్యారు. వీరు రాష్ట్రస్థాయి మహిళల కబడ్డీ పోటీల్లో మన జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ విద్యార్థులు జిల్లాలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డబ్బీరు గోవిందరావు, వ్యాయామ ఉపాధ్యాయులు వాసుదేవరావు, వెంకట్రావు, గణేష్, ఉపాధ్యాయ సిబ్బంది, బాలికల వసతిగృహ అధికారి శ్రీదేవి, ఎస్ఎంసి చైర్మన్ బోయిన వెంకటరమణ విజేతలను అభినందించారు.

రోడ్లు ఆక్రమిస్తే చర్యలు

పొందూరు : ప్రభుత్వ స్థలాలను, రహదారులను ఆక్రమిస్తే చర్యలు తప్పవని తాడివలస సర్పంచ్ తమ్మినేని మనెమ్మ హెచ్చరించారు. గ్రామంలో రహదారులపై నిర్మాణాలను చేపట్టరాదంటూ పంచాయతీ అధికారులు హెచ్చరించినా పట్టించుకోకుండా రహదారిపై గ్రామానికి చెందిన పైడి గోవిందరావు నిర్మించిన సుమారు ఏడు అడుగుల ర్యాంపును సర్పంచ్ ఆదేశాలతో జెసిబి సహాయంతో అధికారులు తొలగించారు. గోవిందరావు రహదారిపై నిర్మించిన నిర్మాణంపై వీధివాసులు, సచివాలయ కార్యదర్శి వెంకటరామ రాజీవ్‌కు ఫిర్యాదు చేశారు. కార్యదర్శి హెచ్చరించినా పట్టించుకోకుండా నిర్మాణం చేపట్టడంపై కార్యదర్శి సర్పంచ్ మనెమ్మ దృష్టికి తీసుకువెళ్ళారు. దీంతో సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంతో పోలీసుల సమక్షంలో జెసిబితో కార్యదర్శి ఆధ్వర్యంలో ర్యాంపును తొలగించారు.

జెసిబితో తొలగిస్తున్న ర్యాంపు

పొల్లాడను పంచాయతీగా ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

గోవిందరావు

మండలంలోని సైనూరు పంచాయతీలో పరిధిలో ఉన్న దబ్బలపాడు, పొల్లాడలను కలుపుతూ పొల్లాడను నూతన పంచాయతీగా ఏర్పాటు చేయాలని సర్పంచ్, వైసిపి మండల పంచాయతీరాజ్ వింగ్ అధ్యక్షుడు అట్టాడ గోవిందరావు (గోపి) కోరారు. ఈ మేరకు ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పంచాయతీ తీర్మానం చేసి పంపినట్లు తెలిపారు. ప్రస్తుతం సైనూరు కేంద్రంగా ఉన్న పంచాయతీ కార్యాలయానికి చేరుకోవాలంటే ఎటువంటి రవాణా సౌకర్యం లేకపోగా దబ్బలపాడు నుంచి సుమారు ఐదు కిలో మీటర్లు దూరం అవుతోందని అన్నారు. దీంతో వృద్ధులు, వికలాంగులు, మహిళలు, దళితులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తిగా వ్యవసాయ ఆధారమైన పంచాయతీల్లో ప్రజలకు సులభతరమైన, వేగవంతమైన సేవలు అందించేందుకు పొల్లాడ పంచాయతీ కేంద్రంగా ఉంటేనే సాధ్యమవతుందని తెలిపారు. కాగా, ప్రస్తుతం సైనూరు పంచాయతీలో మూడు గ్రామాలను కలిపి 1661 జనాభా ఉందని, దబ్బలపాడు. పొల్లాడలను కలిపి 1091 జనాభా ఉన్నారని అన్నారు. కలెక్టర్, ఎంపిడిఒ, ఇతర ఉన్నతాధికారులు పరిశీలించి ప్రతిపాదనలకు ఆమోదించి నూతన పంచాయతీగా పొల్లాడను ఏర్పాటు చేయాలని కోరారు.

విశ్వసాహితీ జాతీయ కన్వీనర్‌గా ఈవేమన

ప్రజాశక్తి- రణస్థలం

సన్మానం అందుకుంటున్న ఈవేమన

విశ్వసాహితీ కళావేదిక చైర్‌పర్సన్, కొల్లి రమావతి ఆధ్వర్యంలో రాజమండ్రి ఎస్‌కెవిటి గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలో జరిగిన గోదావరి కవితా తరంగాలు కార్యక్రమంలో స్థానిక ఆదర్శ పాఠశాల ఉద్యోగి, కవి, రచయిత మహ్మద్ రఫీ (ఈవేమన) కవులకు చక్కని సందేశం ఇస్తూ కవితాగానం చేశారు. విశ్వసాహితీ కళావేదిక చైర్‌పర్సన్ కొల్లి రమావతి ముఖ్యఅతిథి డాక్టర్ గజల్ శ్రీనివాస్, ఎమ్మెల్యే బత్తుల రామకృష్ణ చేతులమీదుగా సన్మానం చేస్తూ ఈవేమనను విశ్వసాహితీ కళావేదిక జాతీయ కన్వీనర్‌గా ప్రకటించారు. ఈ కార్యక్రమం తూర్పు గోదావరి - కోనసీమ విశ్వసాహితీ కళావేదిక ఉమ్మడి జిల్లాల కార్యవర్గం నిర్వహణలో జరిగింది. జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో మాస్ట్రో గజల్ శ్రీనివాస్, విశ్వసాహితీ కళావేదిక సారథులు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రంగిశెట్టి రమేష్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీడియా ప్రతినిధి జంధ్యాల శరత్‌బాబు, పరిమి సత్యమూర్తి, ఉత్తరాంధ్ర అధ్యక్షులు దుబ్బ భాస్కరరావు, తురగా సూర్యారావు, కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.

షీల్డ్ అందుకుంటున్న యువకులు

మత్స్యకార యువత ప్రతిభ

కవిటి: ఆంధ్ర యువసంకల్ప్ 2025 డిజిటల్ మారథాన్‌లో చిన్నకర్రివానిపాలెం గ్రామానికి చెందిన మత్స్యకార యువతతో కూడిన జట్టు మూడో బహుమతి సాధించి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందింది. ఈ బృందానికి రూ.50 వేలు నగదు బహుమతితో పాటు షీల్డ్ అందజేశారు. విజయవాడలోని కెఎల్ యూనివర్సిటీ వేదికగా నిర్వహించిన ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యాన నిర్వహించారు. డిజిటల్ ఆవిష్కరణలు, సాంకేతిక నైపుణ్యాల ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన లాక్ టీమ్‌ను మంత్రులు అభినందించారు. గ్రామీణ నేపథ్యంతో, మత్స్యకార యువత ఈ స్థాయిలో విజయం సాధించడం ఇతర యువతకు ప్రేరణగా నిలుస్తోందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ విజయంతో చిన్నకర్రివానిపాలెంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.

విశ్రాంత గృహం పున:ప్రారంభం

ప్రజాశక్తి- పర్లాకిమిడి

ప్రారంభిస్తున్న నిర్మలాశెట్టి

గజపతి జిల్లా పర్లాకిమిడి బస్టాండ్‌లో ప్రయాణికుల విశ్రాంత గృహాన్ని మున్సిపాలిటీ అధ్యక్షులు నిర్మలాశెట్టి ఆదివారం పున్ణప్రారంభించారు. కార్యక్రమంలో పర్లాకిమిడి కార్యనిర్వహణ అధికారి, బస్సు యజమానుల సంఘం, గజపతి డిస్ట్రిక్ట్ మోటారు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ అసోసియేషన్, పర్లాకిమిడి మోటారు వర్కర్స్ యూనియన్, స్థానిక దుకాణదారులు పాల్గొన్నారు. ఈ విశ్రాంత గృహాన్ని గతంలో ఒకసారి ప్రారంభించినా దానిని వినియోగంలోకి రాలేదు. ఇప్పుడు మళ్లీ బస్సు యజమానులు, రెండు యూనియన్లు, బస్సు కార్మికులు కలిసి ప్రారంభించారు.

కలుసుకున్న పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి- పొందూరు

స్థానిక జిల్లా పరిషత్ హైయర్ సెకండరీ ఉన్నత పాఠశాల (ప్రస్తుతం ప్రభుత్వ ఉన్నత పాఠశాల)లో 1966-67 విద్యా సంవత్సరంలో 12వ తరగతి చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం స్థానిక పట్టుశాలి కళ్యాణ మండపంలో నిర్వహించారు. 58 ఏళ్ల సుదీర్ఘకాలం తరువాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయింది. సుమారు 75 ఏళ్ల వయసు కలిగిన వీరంతా తమతమ వృత్తులు, ఉద్యోగాల బాధ్యతల నుంచి విరమణ పొందినవారే. ఎన్నో సంవత్సరాల తర్వాత ఒక వేదికపై కలుసుకోవడంతో ఆనాటి మధురానుభూతులను నెమరువేసుకుంటూ తమ చిన్ననాటి ప్రపంచానికి వెళ్లిపోయారు. ఆనాటి గురువులను స్మరించుకున్నారు. స్థానిక ఫిజీషయన్ డాక్టర్ ఎం.వి.నాగేశ్వరరావును పూర్వ విద్యార్థులు దుశ్శాలువ, పుష్పగుచ్ఛం, మెమెంటో సత్కరించారు. కార్యక్రమంలో వాండ్రంగి దామోదరరావు, అల్లంశెట్టి మణిభూషణరావు, సువారి ఆనందరావు, వి.వి. గోవిందరావు, జి.వి.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్యునికి యాత్రికుల తాకిడి

ప్రజాశక్తి- అరసవల్లి

అరసవల్లి శ్రీసూర్యనారాయణ స్వామిని అధిక సంఖ్యలో యాత్రికులు దర్శించుకున్నారు. యాత్రికులకు ఆలయ ఇఒ ప్రసాద్ ఆధ్వర్యంలో టెంట్లు వేసి, క్యూ లైన్‌లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దర్శనాలు కల్పించారు. ఇదిలా ఉండగా ఆదివారం స్వామి వారి ఆదాయం రూ.5 లక్షల 24 వేల 608 రూపాయలు వచ్చినట్లు ఆలయ ఇఒ కెఎన్‌విడివి ప్రసాద్ తెలిపారు. అదేవిధంగా టికెట్లు రూపేనా రూ.2 లక్షల 25 వేల 700, విరాళాల రూపంలో రూ.54 ,122, ప్రసాదాల రూపంలో రూ.లక్షా 55వేల 855, ఆన్‌లైన్ రిజర్వేషన్ ద్వారా రూ.88 వేల 931 ఆదాయం వచ్చిందని ఆలయ ఇఒ తెలిపారు.

క్యూలైన్‌లో ఉన్న యాత్రికులు